# BEST LIBRARIAN AWARD

తేది:17.08.2017

ద్రావిడ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ లైబ్రరియన్ డా.యం.దొరస్వామి విద్యాత్మక మరియు పరిశోధనాత్మక సేవలు అందించినందుకు గాను మద్రాసు లైబ్రరీ అసోసియేషన్ (ఎమ్.ఎ.ఎల్.ఎ) వారు 2017కు గాను జాతీయ ఉత్తమ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సొసైటీ టీచర్స్ అవార్డును ఆగస్టు 12న ఐఐటీ మద్రాసులో అందజేశారు. డా.ఎస్.ఆర్. రంగనాథన్ 125వ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. డా.యం.దొరస్వామి ఇప్పటి వరకు మూడు సెమినార్లు నిర్వహించారు. 13 అంతర్జాతీయ, 35 జాతీయ పరిశోధనా పత్రాలు వివిధ జర్నల్స్‌లో ప్రచురింపబడ్డాయి. అంతేకాకుండా 70కుపైగా పరిశోధనా పత్రాలను వివిధ సెమినార్లు, కాన్ఫరెన్స్‌లలో పత్రసమర్పణ చేశారు. ఈయన వద్ద ఇప్పటి వరకు 9 ఎం.ఫిల్, 10 పిహెచ్.డి డిగ్రీలు అవార్డులు పొందాయి.

డా.యం.దొరస్వామి ఎమ్.ఎ.ఎల్.ఎ అవార్డు పొందినందుకు ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు, రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్ గారు, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు గారు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచులయ్య గారు, పీఠాధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

గతంలో డా.యం.దొరస్వామి వెలగపూడి రామక్రిష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్, విజయవాడలో లైబ్రరియన్‌గా పనిచేస్తున్నప్పుడు ఈయన సేవలకు గాను 2007లో బెస్ట్ లైబ్రరియన్ అవార్డు కూడా పొందారు.


నారా చంద్రబాబునాయుడు

